"గెటౌట్! నీ ముఖం చూపించకు నాకు" కోపంగా అన్నాడు అతను విష్ణుతో

గదిలో పడ్డ కాగితాలన్నీ ఏరి ఫైల్లో పెట్టి వెనుక తలుపు తీసుకుని నడవబోతూ ఆగి మాట్లాడాడు మళ్ళీ విష్ణు "నో పర్సనల్ టాక్ అని చెప్పాను. ప్రత్యూషతో ఎంతవరకూ అవసరమో అంతవరకే మాట్లాడాలి".

"నేనూ అంతవరకే మాట్లాడాను"

"అబద్ధాలు చెప్పకు! మీరేం మాట్లాడుకునేది వెనుక వున్న గదిలో స్పష్టంగా వినిపించే ఏర్పాట్లున్నాయని అదివరకే చెప్పాను"

అతనికి అప్పుడు గుర్తుకొచ్చింది. తనా విషయమే మర్చిపోయాడు.

అప్పుడే సహదేవ్ లోపలికొచ్చాడు

"కమాన్ సురేష్! త్వరగా 'టీ ' తాగు. ఇవాళ చాలా పనులున్నాయ్. మనం బ్యాంకుకెళ్ళి డిప్యూటీ జనరల్ మేనేజర్‌తో మాట్లాడాలి."

అతను 'టీ' తాగి ఫైల్లో చూపిన చోటల్లా సంతకాలు చేశాడు. అరగంటసేపు పట్టిందా కార్యక్రమం. కార్లో బ్యాంక్ కెళుతుంటే అన్నాడు సహదేవ్. "రోజులు చాలా ఫాస్ట్‌గా గడిచిపోతున్నాయ్ సురేష్! నువ్వు ఉద్యోగంలో చేరి అప్పుడే ఇరవై రోజులవుతోంది. ఇంకా అయిదు నెలలు! అంతే నువ్వు లక్షాధికారివి. పది లక్షలు ! నువ్వు జీవితమంతా ఆనందంగా, అద్భుతంగా గడపటానికి సరిపోయేంత మొత్తం".

అతనికి సహదేవ్ మాటలు సంతోషం కలిగించలేదు. తను ఇంకో అయిదు నెలలు కాదు. అయిదు రోజులు కూడా బ్రతికి వుంటాడన్న గ్యారంటీ లేదు. ఒకవేళ బ్రతికినా.....తనకు మిగతా తొమ్మిది లక్షలిస్తారన్న నమ్మకం లేదు. తనను కూడా కారు ప్రమాదంలో అంతం చేసేస్తారు.

కారు బ్యాంక్ భవనం ముందాగింది.

సెక్యూరిటీ గార్డ్, విష్ణు దిగి కింద నిలబడ్డారు.

సహదేవ్‌తో లిఫ్టులో పైకి చేరుకున్నాడు అతను. మేనేజర్ ఒకతను వారిని ఓ విశాలమయిన హాల్లోకి తీసుకెళ్ళాడు.

"వీరే మా డిప్యూటీ జనరల్ మేనేజర్. బాంబే నుంచి వచ్చారు" పరిచయం చేశాడు మేనేజర్.

కరచాలనం చేశాడు అతను.

"మీరు చెప్పినట్టుగానే అంతే చేశాను. హోప్ యూ ఆర్ హాపీ! " అన్నాడతను.

సురేష్ చిరునవ్వు నవ్వాడు "ఎస్! అయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ హాపీ!"

"న్యూస్ పేపర్ వాళ్ళు ఎలా పసిగట్టారో చాలా హడావుడి చేస్తున్నారు. బహుశా

ఈ ఫ్రాడ్‌కి నన్ను సస్పెండ్ చేసినా చేయవచ్చు".

సహదేవ్ అందుకున్నాడు "అందుకే అర్జంటుగా ఈ సమావేశం ఏర్పాటు చేసింది"

"సంగతేమిటో చెప్పండి"

"మాధురి ఇండస్ట్రీస్‌లో ఇంకో నాలుగు ఫిక్షస్ కంపెనీలున్నట్లు అప్లికేషన్స్ ఇస్తున్నాము. నాలుగింటికి తలో పాతిక లక్షలూ వెంటనే శాంక్షన్ చేయించండి "

"ఇంకానా? ఇప్పటికే.........."

"ఇంతకుముందు మీరు మా కంపెనీలకిచ్చిన రెండున్నర కోట్లకూ ఎలాగూ మీ ఉద్యోగం పోవటం ఖాయం. అవునా కాదా?"

అతను నవ్వాడు "మా బోర్డ్ నిర్ణయానికి వ్యతిరేకంగా నేన లోన్లు శాంక్షన్ చేస్తే ఉద్యోగం పోకుండా ఎలా వుంటుంది ?"

"పోయేముందు మరో అవకాశం మీకిది! ఇప్పుడు శాంక్షన్ చేసే కోటి రూపాయల్లో పది లక్షలు మీకు"

డిప్యూటి జనరల్ మేనేజర్ నోరు తెరిచేశాడు.

"పది లక్షలా?"

సురేష్ నవ్వాడు.

"అవును, మీరు వప్పుకుంటే సగం ఇప్పుడే ఎడ్వాన్స్"

అతను 'మే' నెల ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఇలాంటి కేస్ ఒకటి చదివాడు. విమల్ కంపెనీకి సంబంధించిన ఫ్రాడ్ కేస్ అది.

"కాని....మా చైర్మన్"

"డోంట్ బాదర్ ఎబౌట్ చైర్మన్! చాలా అర్జెంట్ విషయం అవటం వల్ల నా అధికారానికి మించిన నిర్ణయం తీసుకొనటమైనది. కనుక మీరీ చర్యని నిర్ధారించవలసినది అని నోట్ పుటప్ చేస్తే చాలు"

డిప్యూటి జనరల్ మేనేజర్ ముఖానికి చెమటలు పట్టినయ్. కర్చీఫ్‌తో తుడుచుకుంటుంటే సహదేవ్ కరెన్సీ నోట్స్ వున్న ఒక బ్రీఫ్ కేస్ అతని ముందుంచాడు.

"అయిదు లక్షలు! మిగతాది పనవగనే"

అతను బ్రీఫ్ కేస్ తీసుకున్నాడు "ఓ .కే"

సహదేవ్, సురేష్ కరచాలనం చేసి బయటికొచ్చేశారు.

సురేష్ కార్లో కూర్చున్నాడు. సెక్యూరిటీ గార్డ్, విష్ణు ముందు సీట్లో కూర్చోగానే కారు బయల్దేరింది.

రిఫ్లెక్షన్ మిర్రర్‌లో వెనుకనుంచీ శరవేగంతో వస్తోన్న పెద్ద వ్యాన్ కనిపించింది అతనికి.

అందులోనుంచి తల కొంచెంగా బయటకు పెట్టి చూస్తోన్న వ్యక్తి ముఖంలో ఏదో ప్రమాదం కనబడుతోంది.

బాగా దగ్గరగా వచ్చేసింది వ్యాన్.

ఇంకొద్ది క్షణాలు.

హఠాత్తుగా ముందుకి చూశాడు అతను. ఇంకో పెద్ద వ్యాన్ అడ్డంగా నెమ్మదిగా నడుస్తోంది. అతనికి అర్థమయిపోయింది. రెండు వ్యాన్‌ల మధ్య తమ కారు క్రష్ అయిపోతుంది. అందుకే ముందు వ్యాన్ సైడ్ ఇవ్వటం లేదు. కారు డ్రైవర్ సైడ్ కోసం ఆగకుండా హారన్ కొడుతున్నాడు. కారు రాన్రాను స్లో అయిపోతోంది.

ముందు వ్యాన్‌కి సడెన్ బ్రేకులు వేశాడు.

సురేష్ మెదడులో విద్యుత్ ప్రవహించినట్లయింది. కారు బ్రేకులు పడుతున్నాయి. స్లో అయిపోతోంది. సరిగ్గా అప్పుడే వెనుక వస్తున్న వ్యాన్ వేగం హెచ్చింది. ఇంకొద్ది క్షణాల్లో రెండు వ్యాన్ల మధ్య తమ కారు పౌడర్ అయిపోతుంది.

హఠాత్తుగా డోర్ తెరుచుకుని ఒక్క దూకు దూకాడతను.

సరిగ్గా అప్పుడే ముందు డోర్ తెరచుకుని విష్ణు కూడా కిందకు దూకేశాడు. పడిన చోటనుంచీ లేవకముందే పెద్ద శబ్దం వినిపించింది.

భయంగా కారు వేపు చూశాడు సురేష్. రెండు వ్యానుల మధ్యా స్మాష్ అయిపోయిందది. సన్నని రేకుల డబ్బాలాగా నలిగిపోయింది. లోపల్నుంచీ రోడ్డు మీదకు కారుతున్న రక్తం,.....

"త్వరగా పద!" అన్నాడు విష్ణు లేచి నిలబడి.

ఇద్దరూ దూరంగా నిలబడ్డ ఆటో దగ్గరకు పరుగెత్తారు.

"త్వరగా పోనీ" ఆటో వాడితో అన్నాడు విష్ణు.

ఆటో ఇంటివేపు పరుగెత్తసాగింది. కొద్దిసేపటివరకూ ఇద్దరూ నిశ్శబ్దంగా వుండిపోయారు. సురేష్ కిప్పుడు స్పష్టమయిపోయింది. అర్జున్ నెవరో చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది సామాన్యమయిన గ్యాంగ్ కాదు. చాలా పెద్ద హంగులున్న గ్యాంగ్. అతని ముఖం పాలిపోయింది. భయం కదిలించి వేస్తోంది,

తన గదిలోకి చేరుకుని మంచం మీద పడుకుండిపోయాడు. మధ్యాహ్నంవరకూ పడుకుని వున్నాడు. నౌఖరు భోజనం తీసుకువచ్చాడు విష్ణుతోపాటు.

"నాకు తినాలని లేదు తీసుకెళ్ళిపో " అన్నాడు సురేష్ .

"ఇందాక జరిగిన విషయం గురించి భయపడుతున్నావా? ఈ యాక్సిడెంట్స్ మామూలే హైదరాబాద్‌లో. ఆ విషయం గురించి ఏ మాత్రం ఆలోచించకు " అన్నాడు విష్ణు.

"ప్లీజ్ గెటౌట్ " గట్టిగా అరిచాడు సురేష్.

విష్ణు మాట్లాడకుండా బయటికెళ్ళిపోయాడు.

రాత్రి చాలాసేపటివరకూ ఆలోచిస్తూనే వున్నాడతను. తను ఇక్కడినుంచి రిస్క్ తీసుకునయినా తప్పించుకుని పారిపోవాలి. లేకపోతే ఏ క్షణాన్నయినా చావు తప్పదు. ఒకవేళ తప్పించుకుపోయేటపుడు సెక్యూరిటీ గార్డులు కాల్చినా ఫరవాలేదు. ఎలాగయినా రిస్క్ రిస్కే!

గది తలుపు బోల్ట్ వేసి మళ్ళీ పడుకుని ఆలోచించసాగాడతను. ఎంత ఆలోచించినా ఎటూ తోచడం లేదు. ఆ అశాంతితో ఎప్పుడు నిద్ర పట్టిందో తెలీదు కలలో తులసి కనిపించింది.

"ఇక్కడ దాక్కున్నావా నీ కోసం వెతికి వెతికి"

తను ఆమె మాటలు వినిపించుకోవటం లేదు. ఆమెను అమాంతం కౌగలించుకుని మీదకు లాక్కున్నాడు.

"ఏయ్ ఏమిటిది వదుకు....." ఆమె జుట్టు ఇద్దరినీ కప్పేస్తోంది.

సురేష్‌లో యిన్ని రోజులుగా అడుగంటిపోయిన కోరికలు విజృంభించినయ్.

ఆమె నగ్న శరీరం కాల్చివేస్తున్నట్లుంది.

"వాటేమాన్ యూ ఆర్!" నలిగిపోతూ, కరిగిపోతూ అంటోంది తులసి .

అది తులసి గొంతులా లేదు. అది తులసి స్పర్శలా లేదు. అంతా కొత్తదనం.

"ప్లీజ్ కిల్ మీ" అతనికి నిద్ర మెలకువ వచ్చేస్తోంది.

కానీ కళ్ళు తెరచుకోటం లేదు. ఆయాసం ఒగర్పు.

ఆమె పెదాలు విచ్చుకున్నాయి, ఆమె పళ్ళు చురుకుమని తన పెదాలను కొరుకుతున్నాయి. అతి కష్టం మీద కళ్ళు విప్పాడు. గుడ్డి వెన్నెల్లా వుంది జీరోవాట్ బల్బ్ కాంతి.

మరి కొద్ది క్షణాలు పట్టింది ఆమెను గుర్తించటానికి. ఉలిక్కి పడ్డాడు. నవ్వుతోందామె.
"నేననుకున్నంత అమాయకుడివి కాదు"

మాధురి తన పక్కలో, తన కౌగిట్లో నగ్నంగా మాధురి.

గుండె వేగంగా కొట్టుకోసాగిందతనికి. ఆ రోజు ఆమె కళ్ళల్లో కనిపించిన ఆహ్వానం యిది! అతనికి పూర్తి స్పృహ వచ్చేసింది. ఎలా జరిగిందిది? ఆమె తన గదికి ఎప్పుడు వచ్చింది తనకు గుర్తులేదే!

తను ఒంటరిగా తన మంచం మీద నిద్రపోవటం వరకే గుర్తుంది! మరి ఆమె ఎలా గదిలోకొచ్చింది? బోల్ట్ ఎవరు తీశారు? అంతా మిస్టరీ లాగుంది.

"నువ్వు ఇంత అద్భుతమయిన మగాడివనుకోలేదు...." నవ్వుతూ అందామె.

ఆమెను కౌగిలి నుంచి వదిలి పక్కకు జారాడు అతను.

"నువ్వెలా వచ్చావిక్కడికి?"

ఆమె నవ్వింది. "నీకు నేను ముఖ్యమా...ఆ ప్రశ్న ముఖ్యమా?"

"రెండూనూ" ఆలోచించి సమాధానం చెప్పాడు.

"వేర్ దేరీజ్ విల్ దేరీజ్ వే" రహస్యంగా నవ్వుతూ మాట్లాడుతోంది.

చటుక్కున గుర్తుకొచ్చింది సురేష్‌కి. ఆ రోజు తను బాత్‌రూమ్‌లో స్నానం చేస్తునప్పుడు కూడా ఇలాగే రహస్య ద్వారం నుంచి తన గదిలోకొచ్చింది. ఆమె అతనివేపు తిరిగింది. ఆమె స్పర్శ మళ్ళీ నిప్పు రాజేస్తోంది. తన పెదాలను తాకుతున్నాయి ఆమె పెదాలు. ఆమెను మళ్ళీ తనలో ఐక్యం చేసుకోసాగాడు అతను.

"సురేష్! నన్ను చిత్రవధ చేసెయ్" చెవిలో గుసగుసలాడుతోంది.

నెమ్మదిగా, అద్భుతంగా గడిచిపోతోంది సమయం. అంతవరకూ గుండెల్లో గూడు కట్టుకున్న భయం ఆందోళన అంతులేకుండా పోయినాయి.

ఆ కలాపం ఎప్పుడు ముగిసిందో నిద్రలోకి ఎప్పుడు జారిపోయాడో సురేష్‌కు గుర్తులేదు. మెలకువ వచ్చేసరికి కిటికి కర్టెన్స్ పక్కనుంచి సూర్యకాంతి లోపలకు జొరబడుతోంది. పక్కన మాధురి లేదు. గది బోల్ట్‌వైపు చూశాడు అతను. లోపల్నుంచే వేసి వుందది.

ఒక్క వుదుటన మంచం దిగి నిలబడ్డాడు.

రాత్రి జరిగింది కలా? నిజమా? పిచ్చివాడిలాగా గది గోడలన్నీ తడుముతూ తిరిగాడు. మంచం మీద గుర్తుల కోసం చూశాడు. ఏమీ తెలీటం లేదు.

కలేనా? తన శరీరం వప్పుకోలేదు .

"గుడ్‌మార్నింగ్ " తీయగా వుంది గొంతు.

"గుడ్ మార్నింగ్ !" అంది చిలుక

చివుక్కున వెనక్కు తిరిగి చూశాడు. గోడలో కలిసిపోయి వుంది తలుపు. బ్రహ్మదేవుడివల్ల కూడా కాదు.....అది ద్వారమని తెలుసుకోవటం

ఆమె గదిలోకి అడుగు పెట్టగానే మూసుకుపోయింది. అంతా గోడే. తలుపు వుందనే తెలీటం లేదిప్పుడు.